ధనం కంటే సమయం
చాలా విలువైనది
ఎందుకంటే
ఉన్నదానికంటే ఎక్కువ ధనం
కావాలంటే సంపాదించుకోవచ్చు
కానీ ఉన్న సమయం కంటే
ఒక్క క్షణం
ఎక్కువ కావాలన్నా
సంపాదించలేం

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

బుధవారం, 24 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 47


# సమ్మక్క- సారలమ్మ

## గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం నా అదృష్టం

**మేడారం :** అసలైన అభివృద్ధి అంటే గిరిజనుల జీవనస్థితి మెరుగుపరచ డమేనని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గిరిజనులకు అదనంగా 22 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని అని తెలిపారు. దశాబ్దాలపాటు గిరిజనులకు అన్యాయం జరిగిందని, తాము సరిదిద్దాలని భావించామని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం, పాలనలో గిరిజన బిడ్డలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిధుల కోసం గతంలో సీతక్క ఇచ్చిన వినతి పత్రాలను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు సీతక్క నిధులు ఇవ్వటం కాదు ఆ దస్త్రాలపై ఆమె సంతకం పెడుతో ందని వెల్లడించారు. గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగనమైన పరిస్థితి ఉండేదని, నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, గోడలు మాత్రమే కాదన్న సీఎం రాతి కట్టడాలు కూడా వందల ఏళ్లు నిలబడి ఉంటాయని అన్నారు.సమ్మక్క-



సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం నా అదృష్టం : సీఎం రేవంత్ రెడ్డి రామప్ప ఆలయం స్ఫూర్తిగా : పాలంపేటలోని రామప్ప ఆలయం స్ఫూర్తిగా మేడారంలో కూడా రాతి కట్టడాలు నిర్మించాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. రాతి కట్టడమైతేనే సమ్మక్క- సారలమ్మల కీర్తి మరో వెయ్యేళ్లు కూడా కనిపిస్తుందని అన్నారు. మాల వేసుకున్నంత అకుంఠిత దీక్ష వందరోజుల్లోనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కుంభమేళాకు వేల కోట్లు ఇచ్చే కేంద్రప్రభుత్వం మేడారం జాతరకు ఎందుకు ఇవ్వట్లేదు? అని బహిరంగ సభలో ప్రశ్నించారు."ఆదివాసీలు అంటే ఈ దేశం మూలవాసులు. అందుకే ఈనాడు ఆదివాసీల గూడెంలలో, తండాల్లో, మారు మూల ప్రాంతాల్లో అదనంగా 22వేల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సమ్మక్క- సారలమ్మ గద్దెల పునఃనిర్మాణ కార్యక్రమం నా జీవిత ంలో గొప్ప అవకాశం. గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగనమైన పరిస్థితి ఉండేది. అభివృద్ధికి నిధులు అడిగి తే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారు"

# బంగ్లాదేశ్ లో

## హిందువులపై దాడులు



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ ), భజరంగ్‌దళ్ కార్యకర్తలు దిల్లీలో భారీ ఆందోళన చేపట్టారు. బంగ్లాదేశ్ హైకమిషన్ కార్యాలయం ఎదుట మంగళవారం వందలాది మంది కార్యకర్తలు చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను కట్టడి చేసేలా, కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట ఈ నిరసన సందర్భంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్లకార్డులు చేతబట్టి వచ్చిన కార్యకర్తలు బారికేడ్లను తోసుకుంటూ హైకమిషన్ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ముందుగానే అప్రమత్తమైన పోలీసులు, బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లతో వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు పోలీసులు పెద్దఎత్తున పారామిలిటరీ బలగాలను మోహరించారు.అక్కడ మైనార్టీల పరిస్థితికి నిదర్శనం! భజరంగ్‌దళ్ నేతలు మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత అక్కడ హిందువులపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ముఖ్యంగా ఈ నెల 18న హిందూ యువకుడు దీపూ చంద్రదాస్‌ను దుండగులు దారుణంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించిందని చెప్పారు. మైమెన్సింగ్‌లో జరిగిన ఈ ఘటనలో, మతదూషణ ఆరోపణలతో యువకుడిని కొట్టి చంపడమే కాకుండా, అతడి మృతదేహాన్ని తగలబెట్టారని పేర్కొన్నారు. ఇది అక్కడ మైనార్టీల పరిస్థితికి నిదర్శనమని వారు వ్యాఖ్యానించారు.

# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా


## కేసీఆర్‌కి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ సవాల్

**ఖమ్మం జిల్లా, డిసెంబరు 23 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు మల్లు భట్టి విక్రమార్క.(మంగళవారం) తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో పాత పినపాక, అన్నారుగూడెం, లింగాల గ్రామాల విద్యుత్ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు మట్టా రాఘమయి, మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు భట్టి విక్రమార్క.తమ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. రాష్ట్రంలో లో వోల్టేజీ లేని విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 56 వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని



పేర్కొన్నారు మల్లు భట్టి విక్రమార్క.కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. సభలో చర్చలో ఆయన పాల్గొన్నాలని సూచించారు. కేసీఆర్ అండ్ కోకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మహిళల సంక్షేమం కోసం రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామని స్పష్టం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## 31వరకు ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు



**హైదరాబాద్ :**
ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షల ఫీజు చెల్లించేందుకు ఇంటర్మీడియట్ బోర్డు మరో అవకాశమిచ్చింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ నెల 31 వరకు ఫీజు చెల్లించే వెసులుబాటు ఉన్నది.

లా కోర్సుల్లో 30 :70 మార్కుల విధానం

2025-26 విద్యా సంవత్సరం నుంచి మూడు, ఐదేండ్ల లా కోర్సుల్లోని మార్కుల విధానంలో మార్పు తేనున్నట్టు ఉస్మానియా వర్సిటీ లా విభాగం డీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటర్నల్స్‌కు 30, సెమిస్టర్‌కు 70 మార్కులు ఉంటాయని చెప్పారు.

# కేసీఆర్ ప్రెస్ మీట్ తర్వాత

## రేవంత్ సర్కార్ డిఫెన్స్‌లో పడింది



**హైదరాబాద్,డిసెంబర్ 23 :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ ఇటీవల ప్రెస్ మీట్ తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్‌లో పడిందని ఆయన అన్నారు. '25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నా. రాత్రి 9:30 గంటలకు ముఖ్యమంత్రి చిట్ చాట్ పెట్టడం నేను చూడలేదు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోలు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా? సీఎం రేవంత్ రెడ్డికి వాస్తు భయం పట్టుకుంది. అందుకే సచివాలయానికి వెళ్లడం లేదు' అని ఆయన విమర్శించారు.ఇటీవల జరిగిన తెలంగాణా పంచాయతీ ఎన్నికల్లో.. బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ స్థానాల్లో గెలుపొందిందని హరీశ్ రావు అన్నారు. 'బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు నిర్వహించడం లేదు. కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారు. పోలీసులు లేకుం డా ఉస్మానియాకు వస్తానని.. పోలీస్ పహారాల మధ్య ఓయూకు వచ్చారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నాం. పీపీటీపై అసెంబ్లీలో మాకూ అవకాశం ఇవ్వాలి. అసెంబ్లీలో మా గొంతు నొక్కడం. మైక్ కట్ చేయవద్దు. ఎవరి వాదన నిజమో ప్రజలే తేల్చుతారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతోంది.

# నీకు దమ్ముంటే కేసులపై లీకులు మానేసి నేరుగా మాట్లాడు



**నల్లగొండ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్ల అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ ప్రజాప్రతినిధులను అభినందించి సన్మానించారు.సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలకంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు.కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టి మళ్లించడానికి నోటీసుల డ్రామాలు ఆడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, రైతు బంధు వంటి హామీల అమలుపై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే ముఖ్యమంత్రి ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు.

# రాజకీయ ఆయుధాలుగా దర్యాప్తు సంస్థలు

**- బీజేపీ లక్ష్యం రాజ్యాంగ నిర్మూలనే**


**న్యూ ఢిల్లీ :** భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలనే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ పార్టీని అధికారం నుంచి తొలగించడంలో విజయం సాధించే ప్రతిఘటన వ్యవస్థను సృష్టిస్తామని ప్రతిజ్ఞ చేశారు. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థపై పూర్తిస్థాయిలో దాడి చేస్తోందని ఆరోపించా రు. సంస్థలన్నింటినీ తన రాజకీయ శక్తిని పెంచుకునే సాధనాలుగా మార్చుకుందని




రాహుల్ గాంధీ ఆరోపించారు. గత వారం జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని హెర్టై స్కూల్లో విద్యార్థులతో జరిగిన సంభాషణలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గంటపాటు నిడివి ఉన్న వీడియోను కాంగ్రెస్ సోమవారం విడుదల చేసింది.'బీజేపీ ప్రతిపాదిస్తున్నది రాజ్యాంగాన్ని తొలగించడం. రాష్ట్రాలు, భాషాలు, మతాల మధ్య మధ్య సమానత్వం, ప్రతి వ్యక్తికి కల్పించిన సమాన విలువ అనే రాజ్యాంగ మూల సూత్రాలనే తొలగించాలనే ప్రయత్నం జరుగుతోంది. అంతేకాకుండా సంస్థలన్నింటినీ బీజేపీ తన చేతుల్లోకి తీసుకుంది. మేం బీజేపీతో మాత్రమే పోరాడటం లేదు. భారత్? సంస్థల నిర్మాణాన్ని బీజేపీ ఆక్రమించుకున్న విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. ప్రజాస్వామ్యంపై దాడి జరిగినప్పుడు కేవలం ఎన్నికలపై ప్రశ్నలు లేవనెత్తడం సరిపోదు. దానిని ఎదుర్కొవడానికి మార్గాలు కనుగొనాలి. మేం దీన్ని ఎదుర్కొంటాం. బీజేపీని అధికారంలో నుంచి తప్పించేలా పనిచేసే ప్రతిపక్ష ప్రతిఘటన వ్యవస్థను నిర్మిస్తాం' అని రాహుల్ గాంధీ చెప్పారు.దేశంలోని ఎన్నికల వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ సందేహాలు వ్యక్తం చేశారు.

# సరికొత్త థీమ్‌తో 2026 క్యాలెండర్


**అమరావతి, డిసెంబర్ 23:**



ఏపీ అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (మంగళవారం) ఆవిష్కరించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమక్షంలో ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో 2026 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, డైరీలను సీఎం ఆవిష్కరించారు. జీవ వైవిధ్యం - ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్‌తో క్యాలెండర్‌ను అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించింది. ఏపీలోని ప్రకృతి సంపద, కళలు, సంప్రదాయాలు, ఆధునిక సాంకేతికతలకు అద్దం పట్టేలా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించారు.ఏపీలో ఉన్న వివిధ వన్యప్రాణుల గురించి అవగాహన కల్పించేలా నూతన సంవత్సర క్యాలెండర్ రూపకల్పన జరిగింది. సాంప్రదాయ కలంకారీ కళాశైలిలో క్యాలెండర్లోని చిత్రాలు వచ్చేలా శాసన సచివాలయం డిజైన్ చేయించింది. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య వారసత్వాన్ని, సీఎం ఆలోచనలను చాటిచెప్పేలా 2026 క్యాలెండర్ ఆవిష్కృతమైంది.సీఎం ప్రశంసలు.2026 సంవత్సరానికి చెందిన క్యాలెండర్‌ను చక్కగా డిజైన్ చేశారని సీఎం చంద్రబాబు మెచ్చుకున్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించారు. క్యాలెండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే కృషి

**- ఈమెక్ సొసైటీ కాలనీకి స్వచ్ఛ తాగునీటి జలాలు**
**- ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో జలమండలికి మూడు కోట్ల రూపాయల చెక్కును అందించిన సొసైటీ ప్రతినిధులు**




**రామచంద్రాపురం డిసెంబర్ 23 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** బిఈమెక్ సొసైటీ కాలనీ వాసుల కోసం స్వచ్ఛమైన తాగునీటి జలాలు అందించాలని కోరుతూ పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కృషి ఫలించింది. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో బిహెచ్ఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు బిఈమెక్ సొసైటీ పేరుతో గృహాలను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల మంచినీటి కనెక్షన్ల కోసం జలమండలికి దరఖాస్తు చేసుకోగా.. మూడు కోట్ల 80 లక్షల రూపాయలు చెల్లించాలని ఇందులో 86 లక్షల రూపాయలు ఇంప్రూవ్మెంట్ చార్జీలు కట్టాలని నోటీసులు అందజేశారు. ఈ నేపథ్యంలో గత మూడు నెలల క్రితం ఇంప్రూవ్మెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించగా.. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసి చార్జీలు తగ్గించాలని వినతి పత్రం అందించారు. ప్రస్తుతం కాలనీలో అత్యధిక శాతం ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్నారని.. మూడు కోట్ల రూపాయలు చెల్లించే ఆర్థిక పరిస్థితులు వారికి లేవని ఆయన తెలిపారు. 86 లక్షల రూపాయల ఇంప్రూవ్మెంట్ చార్జీలను రద్దు చేస్తే మిగతా డబ్బులు కట్టేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని జలమండలి ఎండి అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వినతికి స్పందించిన జలమండలి అధికారులు ఇంప్రూవ్మెంట్ చార్జీలు తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం జలమండలి కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో.. మంచినీటి కనెక్షన్ల కోసం మూడు కోట్ల రూపాయల డిడిని జలమండలి ఎండి అశోక్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చిట్టి ఉమేష్, అసోసియేషన్ అధ్యక్షులు శివ నారాయణ, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ప్రసాద్, పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావుకి సీనియర్ ఎస్పీగా పదోన్నతి






**మెదక్ డిసెంబర్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావుకి సీనియర్ ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈ రోజు మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ ఎస్పీ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డీఎస్పీలు నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, ప్రసన్న కుమార్, రంగా నాయక్, సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రుక్మాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి నా సర్పంచ్ ఉప సర్పంచ్



**చేగుంట డిసెంబర్ 23 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ వార్డు సభ్యుల అందరిని స్పెషల్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ పంచాయతీ అవనార్లో మొక్కలు నాటరు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ మొక్కలు పెరిగి అందరికి నీడను ఇస్తాయి, గ్రామంలో అందరూ మొక్కలు పెంచాలి. గ్రామ సమస్యలు అన్ని ఒక్కొక్కటి పూర్తి చేసుకుందాము. గ్రామంలో ఏ సమస్య ఉన్న మీ వార్డ్ నెంబర్ ని కలవచ్చు నేను కూడా మీ అందుబాటులోనే ఉంటాను నాకు కూడా కలిసి మీ సమస్య చెప్పవచ్చు అని అన్నారు. గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషలతో అందరూ బాగుండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ కుమార్, ఉప సర్పంచ్ రామస్వామి, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు యువకులు మహిళలు అందరూ యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన సర్పంచు మరియు వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం




**మెదక్ మండలండిసెంబర్ 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా మెదక్ మండలములోని పాతూర్ గ్రామంలో ఇటివలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ విఠల్ నాగలక్ష్మి పెంటయ్య, ఉప సర్పంచ్ యాశోద ఏసుదాస్, మరియు వార్డు సభ్యులు సోమవారం రోజున స్పెషల్ ఆఫీసర్ ఆర్.ఐ.కిషోర్ మరియు గ్రామ సెక్రెటరీ పాతిమా, ఎన్నికయిన వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ విఠల్ నాగలక్ష్మి మాట్లాడుతూ మా యొక్క గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శకంగా ప్రజలకు సేవచేస్తానని చెప్పడం జరిగింది. ముఖ్యంగా గ్రామంలో అందరి సహాయ సహకారాలు తో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.
ఈ యొక్క కార్యక్రమములో నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు.




**మెదక్ జిల్లా కొల్చారం మండలం డిసెంబర్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబుల రూపంలో పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అక్కడ జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, పిల్లలలో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మీ డబ్బు.. మీ హక్కు ను సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ డిసెంబర్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
ఐడీఓసీలో మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమంహాజరైన వివిధ బ్యాంకుల, ఎల్ఐసీ ప్రతినిధులుమీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం మీ డబ్బు.. మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. మెదక్ జిల్లాలో 1,65,053 అకౌంట్లలో 21,32 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రజలకు తెలియజేయాలని సూచించారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలు అందించి డబ్బులు పొందాలని పిలుపు ఇచ్చారు. కచ్చితంగా నామినీ వివరాలను ఆర్థికపరమైన లావాదేవీల్లో పెట్టాలని, అడ్రస్ మారితే బ్యాంక్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్సై ద్వారా పొందొచ్చని తెలిపారు. వివిధ బ్యాంకు లలో ఉన్న ఖాతాదారులకు ఈరోజు %ాదీ×% నుంచి 2.07 కోట్ల రూపాయలు, యూనియన్ బ్యాంక్ 1.05 కోట్ల రూపాయల పత్రాలు అందించారు.
కార్యక్రమంలో ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, డీజీఎం ఎస్బీఐ ఏవో భువనేశ్వరి, గోపాల కృష్ణన్, డిజియం ఎస్బిఐ నీలాక్షి సింగ్ , ఏజీఎం ఎస్ఎల్బీసీ శ్రీహరి, ఏజీఎం యూబీఐ శ్రీనివాస్, ఎస్బిఐ ఆర్. యం మారుతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై బిఆర్ఎస్ పోరాటం

**- 45 రోజులుగా ఇసుక తరలిస్తిన్న పట్టించుకోని రెవిన్యూ,పోలీస్ ,ఇరిగేషన్ , ఫారెస్ట్ మైనింగ్ అధికారులు.**
**- ఎలాంటి అనుమతులు లేకుండా ఎమ్మెల్యే తన అనుచరులతో అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడు.**
**- ఇదేమిటని అడిగిన వారి పైన ఎమ్మెల్యే అనుచారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు.**
**- బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు యం పద్మా దేవేందర్ రెడ్డి**





**మెదక్ మండలం డిసెంబర్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ మండలం సంగాయిగూడ తండా హల్దీ వాగులో అధికార పార్టీ నాయకులు రోడ్ వేసి మరి 45 రోజులుగా అక్రమంగా ఇసుకను జహీరాబాద్, బీదర్, హైదరాబాద్ తరలిసున్నరు. వాగులో క్వారీ ఏర్పాటు చేసుకొని ఇసుక తరలిస్తున్నారు. సోమవారం హల్ది వాగు వద్దకు వెళ్లి ఇసుక తరలింపు ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ డిప్యూటీ స్పీకర్, బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షలు యం. అంజ గౌడ్, మండల నాయకులు తదితరులు. హల్ది వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఖండిస్తూ హల్ది వాగు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 45 రోజులుగా ఇసుక దొంగ రవాణా జరుగుతోంది. ఇక్కడున్న అధికారులు, పోలీసులు, శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. ఇక్కడి ఇసుకను హైదరాబాద్, బీదర్కి తరలించేస్తున్నారు. రాత్రికి రాత్రి పెద్ద పెద్ద హిటాచిలు పెట్టి, వేల టిప్పర్ల ద్వారా తరలించేస్తున్నారు. ఇక్కడ రోడ్లు ఖరాబైనా పట్టించుకోవట్లేదు. ఇక్కడ పంటలకు నీళ్లు నిలవకపోతే పంటలకు, రైతులకు నష్టం జరుగుతుంది అనే సోయి లేకుండా అనేక వేల టిప్పర్లలో హైదరాబాద్ నగరానికి ఇసుక తరలిస్తున్నారు. కానీ, ఇక్కడ ఇందిరమ్మ ఇళ్లకు, గుడికి, బడికి ఇసుక ఇస్తలేరు. ఎటువంటి ప్రభుత్వ పనులూ జరగట్లేదు. వాటికి ఇసుక లేదు. కానీ, బీదర్కి, హైదరాబాద్కి మాత్రం ఇసుక తరలిస్తున్నారు. నవంబర్ 21 తేదీన కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలసి రిప్రజెంటేషన్ ఇచ్చి ఇసుక రవాణాను, దందాను ఆపాలని కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగిపోయిన తర్వాత యాక్షన్ తీసుకుంటారని అనుకున్నాం. కానీ, ఇప్పుడు ఇంకా ఎక్కువ చేస్తున్నారు. నిజనిర్ధారణ కమిటీ మేం వస్తున్నామని తెలిసి, మమ్మల్ని రాకుండా అడ్డుకట్టలు వేసి, ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. కానీ, ఈ అడ్డుకట్టలేమీ మమ్మల్ని ఆపలేవు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగపడే ఇసుక ఇది. దీన్ని తరలిస్తే రైతులకు నష్టం జరుగుతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అధికారం ఇచ్చింది ఈ ఇసుకను దోచుకోవడానికేనా? అని మేం ప్రశ్నిస్తున్నాం. రేవంత్ రెడ్డి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం దొరికితే అది దోచుకుని తెలంగాణకు నష్టం చేస్తున్నరు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. పోలీసు డిపార్ట్ మెంట్ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. వేల టిప్పర్లు ఇక్కడ నడుస్తుంటే ప్రజలు ఆపే ప్రయత్నం చేస్తే వాళ్లను చంపేస్తామని బెదిరించడం, వాళ్లమీద పోలీసు కేసులు పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజం? కలెక్టర్కి, పోలీసులకు ఇవి కనబడ్తలేవా? మళ్లా ఇంత ఇసుక రవాణా జరుగుతోందని ప్రజలు, రైతులు మొత్తుకుంటా ఉంటే వాళ్లే మేం ఇసుక రవాణాను ఆపేస్తాం అని ప్రెస్ స్టేట్మెంట్లు ఇస్తున్నారు. కలెక్టర్, ఎస్పీకి చెప్పినట్లు యాక్షన్ చేస్తున్నారు. వాళ్ల సపోర్ట్ తోనే ఇసుక పోతోంది. ఇసుక కొడుతోందే వాళ్లు. మళ్లీ వాళ్లే దొంగే దొంగ అన్నట్లుగా ఇసుక రవాణాను అరికడతాం అంటూ నాటకాలు, బూటకాలు ఆడుతున్నారు. ఇసుక పోతే రైతులకు నీళ్లు ఆగవు. నీళ్లు నిలిచే పరిస్థితి ఉండదని అన్నారు. మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ ఎస్ఐ లింగం సంఘటన స్థలానికి వచ్చారు. ఇన్ని రోజులుగా ఇసుక రావన్న జరుగుతున్న మీరు ఏం చేస్తున్నారని వారిని పద్మ దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే హిటాచిలను టిప్పర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయాలని సూచించారు. ముందస్తు సమాచారం తెలుసుకొని అక్రమ ఇసుక రవాణా ఆపివేసి హల్దీ వాగులోకి వెళ్లకుండా పెద్ద గుంతలు తీసి హిటాచీలను కొంగోడు శివారులో పెట్టారు. అక్కడికి బిఆర్ఎస్ బృందం చేరుకొని స్థానిక కొల్చారం ఎమ్మార్వో శ్రీనివాస్ ఎస్ఐకి సమాచారం అందివ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో ఎస్సై ఒక కంటైనర్ ను ఎలాంటి నెంబర్ ప్లేట్ అధరాలు లోని 3 హిటాచిలను సీజ్ చేసి కొల్చారం పీఎస్ కు తరలించారు. అనంతరం బిఆర్ఎస్ బృందం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజును కలిసి 45 రోజులుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హల్దీ వాగుల నుండి ఇసుకను తరలిస్తున్న ప్రాంతాన్ని వేసిన రోడ్ ఫోటోలను వీడియోలను కలెక్టర్కు చూపించారు. వెంటనే అక్రమ ఇసుక రవాణాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్, మాజీ ఎంపీపీ కొత్తపల్లి . కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మా మిళ్ళ ఆంజనేయులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు 500 మందితో పటిష్ట బందోబస్తు

## ఆకతాయిలపై షీ టీం, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా

## జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు





**మెదక్ డిసెంబర్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**క్రిస్మస్ వేడుకల సందర్భంగా మెదక్‌లోని ప్రసిద్ధ మెదక్ చర్చ్‌ను భారీ సంఖ్యలో భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు తెలిపారు. పోలీస్ సిబ్బందిని 4 సెక్టార్‌లుగా, మూడు షిఫ్ట్‌లుగా విభజించి, నిరంతర పర్యవేక్షణలో మొత్తం 496 మంది అధికారులు, సిబ్బందితో పటిష్ఠమైన బందోబస్తు విధులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో డీఎస్పీలు 4,సీఐలు 12,ఎస్సైలు %-% 47,ఏఎస్సైలు 31,హెడ్ కానిస్టేబుళ్లు 46,పోలీస్ కానిస్టేబుళ్లు 185,హోంగార్డులు 87, 3క్యూఆర్టీ బృందాలు 51 మంది, 3 రోప్ పార్టీలు %-% 33 మంది ఉన్నట్లు తెలిపారు.ఈ బందోబస్తును కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపకుండా, పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని సూచించారు. అలాగే తమతో తీసుకువచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి విలువైన వస్తువులు ఇవ్వకూడదని సూచించారు.జాతరలో ఆకతాయిల నియంత్రణ కోసం షీ టీమ్‌లు, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చిన్నారులు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భద్రతలో భాగంగా బీడీ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు మోహరించామని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చివరగా జిల్లా ప్రజలకు ఎస్పీ శ్రీనివాసరావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు

# గ్రేటర్ ఎన్నికలకు సర్కార్ సన్నద్ధం ఏ క్షణమైనా





**హైదరాబాద్, డిసెంబర్ 23:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను (జీహెచ్ఎంసీ) మూడు కార్పొరేషన్లుగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 150 డివిజన్లతో ఒక కార్పొరేషన్ చేయడంతో పాటు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లతో మరో రెండు కార్పొరేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత బల్దియా పాలక మండలి గడువు ఫిబ్రవరి 10తో ముగియ నుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో గ్రేటర్ ఎన్నికలకు వెళ్లే యోచనలో సర్కార్ ఉన్నట్లు సమాచారం. ఫిబ్రవరి 10 తర్వాత ఏ క్షణమైనా గ్రేటర్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే జీహెచ్ఎంసీ విస్తరణ, వార్డుల డీలిమిటేషన్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. వార్డుల విభజనపై దాఖలైన 80కి పైగా పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. వార్డుల డీలిమిటేషన్‌పై జోక్యం చేసుకోమంటూ న్యాయస్థానం వాఖ్యానించింది. దీంతో డీలిమిటేషన్ ప్రక్రియకు మార్గం సుగమమైందని చెప్పుకోవచ్చు. ఇక జీహెచ్ఎంసీ విస్తరణ, వార్డుల డీలిమిటేషన్‌పై అధికారులకు 10 వేలకు పైగా అభ్యంతరాలు అందినట్లు సమాచారం.అభ్యం తరాలను పరిశీలించిన అధికారులు దాదాపు 40 వార్డుల పేర్ల మార్పు, 10 వార్డుల సరిహద్దులను మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వార్డుల డీలిమిటేషన్‌పై (బుధవారం) ఫైనల్ నోటిఫికే షన్‌ను సర్కార్ ఇవ్వనున్నట్లు సమాచారం. మరోవైపు వార్డుల డీలిమిటేషన్ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించడం, ఫిబ్రవరిలోనే ఎన్నికల నిర్వహణ అంశాలు నగర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

# హయత్‌నగర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ స్థానికుల ఆందోళనతో హామీ ఇచ్చిన కోమటిరెడ్డి




: హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి-65. ఆ రోడ్డు దాటడం అంటే అదో పెద్ద సాహసమే అని స్థానికులు వణికి పోతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి వస్తోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మృత్యుగండాల నుంచి బయటపడేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు హయత్‌నగర్‌లో జాతీయ రహదారిపై స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నా యని, అకారణంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ - విజయవాడ హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.జాతీయ రహదారా మృత్యు మార్గమా : మన్సూరాబాద్ కార్పొరేటర్ నరసింహా రెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డితో పాటు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సమీప కాలనీ వాసులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఇది జాతీ య రహదారా మృత్యు మార్గమా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఇటీవల రోడ్డు దాటుతూ వైద్య విద్యార్థిని ఐశ్వర్య మృతి చెందిన నేపథ్యంలో స్థానికులు ఈ నిరసనకు దిగారు. విజయవాడ జాతీయ రహదారి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, జనాలు ప్రాణాలు కోల్పోతున్నారని? ఈటీవి, ఈనాడు కథనాలను ప్రచురించాయి.హయత్‌నగర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ - స్థానికుల ఆందోళనతో హామీ ఇచ్చిన కోమటిరెడ్డి %వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి : హయత్‌నగర్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి లేకపోవడం, స్థానికులు ఆందోళనకు దిగడంతో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి స్పందించారు. వెంటనే లెక్చరర్స్ కాలనీ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మూడు నెలల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అభ్యంతరాల వల్ల పనులు ఆలస్యమయ్యాయని చెప్పారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు లెక్చరర్స్ కాలనీ వద్ద పరిస్థితిని పరిశీలించారు. దీంతో త్వరలోనే కాలనీవాసుల కోరిక మేరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది.హయత్‌నగర్‌లోని భాగ్యలత, లెక్చరర్స్ కాలనీ వాసులు రోడ్డు దాటేందుకు సరైన వసతి లేదు. దీంతో రోడ్డు ప్రమాదాలు పెరిగి, చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవలే ఒక వైద్య విద్యార్థిని ఐశ్వర్య మరణించడం అందరి మనసును కలచివేసింది. రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఇలా పలువురు మృత్యువాత పడటం స్థానిక కాలనీ వాసులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.రోడ్డు దాటేందుకు అనేక ఇబ్బందులు : విద్యా సంస్థలు, కళాశాలలు, షాపింగ్ కేంద్రాల కోసం స్థానికులు నిత్యం హైదరాబాద్?-విజయవాడ జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు దాటక తప్పని పరిస్థితి. అలాంటి సందర్భంలోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే రహదారి పొడవునా గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో రోడ్డు దాటడం చాలా ఇబ్బందిగా మారింది.ఉదాహరణకు భాగ్యలత కాలనీ కమాన్ వద్ద బస్సు దిగితే రహదారి అవతలి వైపున కాలనీలకు వెళ్లాలంటే ఆటోనగర్ వరకు వెళ్లి వెనక్కి రావాలి. అంటే, సుమారు 5 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హరిణ వనస్థలిపురం పార్కు వద్ద దిగి భాగ్యలత కాలనీలోకి వెళ్లాలన్నా అంతే దూరం వెళ్లాల్సిన తప్పని పరిస్థితి. దీంతో చాలామంది గిల్స్ మధ్యలో నుంచే రోడ్డు దాటుతూ ఇలా ప్రమాదాల బారిన పడుతున్నారు.విమర్శలూ ఉన్నాయి : వాహనాల వేగం పెరిగినా, సామాన్య ప్రజలు సజా వుగా రాకపోకలు సాగించేలా ఏర్పాట్లు ఏమాత్రం లేవని హయత్ నగర్ సమీప కాలనీవాసులు మండి పడుతున్నారు. పాదచా రులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా ఎక్స్‌ప్రెస్ వేల నిర్మా ణాలు చేపడుతున్నారని పెద్ద ఎత్తున విమర్శలు ఉన్నాయి. ఈ కారణంగా రోడ్డు ప్రమాదాలు నిత్య కృత్యంగా మారిన పరిస్థితి.

# సీఐడీ ముందుకు మళ్లీ మంచు లక్ష్మీ



**హైదరాబాద్, డిసెంబర్ 23:** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో సీఐడీ ముందు మంచు లక్ష్మీ మరోసారి హాజరయ్యారు. మంగళవారం సీఐడీ అధికారుల ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. మరోవైపు ఇదే వ్యవహారంలో ఇప్పటికే ఈడీ అధికారుల ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే ఈడీ ఎదుట ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్, రానా, విజయ్ దేవరకొండ సైతం సంగతి తెలిసిందే.ఇక ఇదే కేసులో హీరోయిన్ నిధి అగర్వాల్, యాంకర్ శ్రీముఖి, నటి అమృత చౌదరి కూడా సీబీఐ అధికారుల విచారణకు గతంలో హాజరై వివరణ ఇచ్చిన విషయం విదితమే. ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కోసం జరిగిన లావాదేవీలపై గతంలోనే అధికారులు ప్రశ్నించారు. ఈ విచారణలో బెట్టింగ్ యాప్స్‌కు ఎందుకు ప్రమోట్ చేశారు. అందుకు ఎంతెంత తీసుకున్నారు. యాప్ నిర్వాహకులతో చేసుకున్న ఒప్పందాలపై వీరి నుంచి అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది

# కేసీఆర్ చేసుకున్న ఒప్పందమే తెలంగాణకు మరణశాసనం



**హైదరాబాద్, డిసెంబర్ 23:** కృష్ణా నీటి పంపకాల విషయంలో నాడు కేసీఆర్ చేసుకున్న 299 టీఎంసీల అగ్రిమెంటే తెలంగాణకు మరణ శాసనంగా మారిందని కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు, మహారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెదిరే శ్రీరామ్ అన్నారు. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కామెంట్స్ చేసిన నేపథ్యంలో శ్రీరామ్ స్పందించారు. కృష్ణా నదీ జలాల పంపకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో 811 టీఎంసీలల కేసీఆర్ 299 టీఎంసీలకు మాత్రమే అగ్రిమెంట్ చేసుకున్నారని శ్రీరామ్ గుర్తు చేశారు. 299 టీఎంసీ లకు అగ్రిమెంట్ చేసుకోవడం వెనక ఉన్న ప్రయోజనాలు ఏంటో కేసీఆర్‌కే తెలియాలన్నారు. నాడు కేసీఆర్ చేసుకున్న 299 టీఎంసీల అగ్రిమెంట్.. నేడు తెలంగాణకు మరణ శాసనంగా మారిందన్నారు. కేసీఆర్ విధనాలే కృష్ణా వాటర్‌లో పాలమూరుకు అన్యాయం జరగడానికి కారణమయ్యాయని చెప్పారు.కృష్ణా నీటి పంపకాలపై కేసీఆర్ చేసుకున్న ఒప్పందం తెలంగాణకు పెను శాపంగా మారిందని శ్రీరామ్ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకొని 299 టీఎంసీల నీటికి కేసీఆర్ అగ్రిమెంట్ చేసుకున్నారా? అని శ్రీరామ్ ప్రశ్నించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్లానింగ్ ఉన్నప్పుడు.. కేసీఆర్ నాడు ఏ విధంగా 299 టీఎంసీలకు అగ్రిమెంట్ చేసుకున్నారని నిలదీశారాయన. 299 టీఎంసీల నీటిని తెచ్చుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో వాటర్‌ను ఉపయోగించుకోవడంలో కేసీఆర్ విఫలం అయ్యారని విమర్శించారు.ఎన్నికల సమయంలో కేసీఆర్ హడావుడి చేయడం తప్పితే.. ఏ ఒక్క ఎకరానికి కూడా నీరు చేరలేదని శ్రీరామ్ విమర్శించారు. 1050 టీఎంసీల నీటిని ఫ్రైస్‌గా రెండు తెలుగు రాష్ట్రాలకు నీటిని కేటాయింపు చేయాలని కేంద్రప్రభుత్వం నూతనంగా ట్రిబ్యునల్ వేసిందని.. రెండు రాష్ట్రాల నీటి కేటాయింపులపై కొత్తగా ట్రిబ్యునల్ వేయడం కేంద్ర ప్రభుత్వ గొప్పతనం అని పేర్కొన్నారు. ఆ ట్రిబ్యునల్‌లో ప్రణాళిక బద్ధంగా అడ్వకెట్లను పెట్టుకొని వాదించుకుంటే 650 టీఎంసీలకు పైగా తెలంగాణకు నీటి వాటా వచ్చే అవకాశం ఉందన్నారు శ్రీరామ్.

# దేశానికి గర్వకారణం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు




**హైదరాబాద్, డిసెంబర్ 23:** నవభారత నిర్మాత, తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు భారతదేశానికి గర్వకారణమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేస్తూ.. ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు చరిత్రాత్మకమని అభివర్ణించారు. మంగళవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి. ఈ సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. దేశానికి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన సేవలను మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత.. పీవీ నరసింహారావును బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను సైతం కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని చెప్పారు. నెక్లెస్ రోడ్డుతోపాటు వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ నరసింహారావు పేరు పెట్టిందని.. వారి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసిందని కేటీఆర్ వివరించారు.అంతేకాదు పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానాన్ని సైతం పంపిందన్నారు. పీవీ నరసింహారావు కుమార్తె వాణిదేవిని ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పందించారు.

# వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకం: వెంకయ్య నాయుడు




**హైదరాబాద్, డిసెంబర్ 23:** మాజీ ప్రధాని, దివంగత నాయకు డు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ జీవితం తెరిచిన పుస్తకం అని.. ప్రతి పేజీ స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం వాజ్‌పేయ్ నిరంతరం కృషి చేశారని చెప్పారు. కేంద్ర సాంస్కృతిక శాఖ, త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణగూడ కేశవ్ మెమోరియల్ కళాశాలలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఇతర నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అటల్ బిహారీ వాజపేయి జీవితం గురించి, ఆయన పరిపాలనా దక్షత గురించి వెంకయ్య నాయుడు కీలక ప్రసంగం చేశారు. బీజేపీకి బలమైన పునాది వేసిన వ్యక్తుల్లో వాజ్‌పేయి ముందు వరుసలో ఉంటారని కీర్తించారు. వాజ్‌పేయిని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ శిష్యుడిగా ఎంచుకున్నారని చెప్పారు. వాజ్‌పేయి పాలన అంటే సుపరిపాలన అని.. యువతకు వాజ్‌పేయ్ ఆదర్శనం అన్నారు వెంకయ్య. తాను పదవి విరమణ మాత్రమే చేశానని.. పెదవి విరమణ చేయలేదన్నారు. వాజ్‌పేయి చూపిన మార్గంలో నడుస్తున్నామా? లేదా? అనేది ప్రతీ కార్యకర్త ఆలోచించుకో వాలని సూచించారాయన. నైతిక పాలన, సామాజిక బాధ్యత, రాజ్యాంగం పట్ల అంకిత భావంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే అంకిత భావం తో పని చేసినట్లు కాదన్నారు. రాజకీయ నాయకులకు తప్పుడు భాష మాట్లాడటం అలవాటు అయిపోయిందంటూ ప్రస్తుత నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు వెంకయ్య నాయు డు. రాజకీయ నాయకులు శత్రువులు కాదని.. కేవలం ప్రత్యర్థు లు మాత్రమేనని చెప్పారు.భారత్‌ను శక్తివంతమైన దేశంగా ప్రపంచం ముందు నిలబెట్టిన వ్యక్తి వాజ్‌పేయ్ అని చెప్పారు. 'నా వల్లే చదువుకుంటున్నారు.. నా వల్లే యుద్ధాలు ఆగిపోతున్నాయని ట్రంప్ చెప్పుకోవడం ఏమాత్రం సరైనది కాదు.' అని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. 'ప్రస్తుత సమాజంలో వ్యక్తులు స్వార్థం కోసం పని చేస్తున్నారు.. వాజ్‌పేయి శాంతిని ప్రేమించే వారు.. దేశ రక్షణ విషయంలో కఠినంగా ఉండేవారు. పీవీ సంస్కరణలు తీసుకువస్తే.. ఆ సంస్కరణలను ఆచరణలోకి తెచ్చిన వ్యక్తి వాజ్‌పేయి. ఆయనను ప్రత్యర్థులు కూడా అజాత శత్రువు అని పిలిచే వారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో వేయించింది వాజ్‌పేయి.' అని చెప్పారు వెంకయ్య.

# తెలంగాణలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్, డిసెంబరు 23 :** ఉప్పల్‌లో (మంగళవారం) భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఏర్పడిన స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి.వర్క్‌షాప్‌లో ఫర్నిచర్ తయారీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెలువడిన స్పార్క్ ఫోమ్ కలపను తాకడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నిచర్ వర్క్‌షాప్‌లో అధికంగా ఉండే ఫోమ్, ప్లైవుడ్, కెమికల్ కోటింగ్ పదార్థాలతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాద తీవ్రతతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు ప్రాణ భయంతో భయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా వ్యాపించడంతో శ్వాస తీసుకోవడంలో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి.కొందరు పిల్లలు, వృద్ధులు భయంతో అరుస్తూ బయటకు రావడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.


# ఆ ఛార్జీలు రద్దు చేయాలి టీజీఈఆర్సీకి నీటిపారుదల శాఖ లేఖ




**హైదరాబాద్, డిసెంబరు 23 :** తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు (మంగళవారం) టీజీఈఆర్సీ కి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు డిమాండ్ ఛార్జీలు రద్దు చేయాలం టూ ప్రతిపాదన చేశారు. యూనిట్‌కు రూ.6.30 విద్యుత్ టారిఫ్ లకు అధికమని ప్రభుత్వ విభాగం అభిప్రాయం వ్యక్తం చేసిందని వివరించారు.లు మాన్సూన్‌లో కేవలం 45 నుంచి 60 రోజులు మాత్రమే పనిచేస్తాయని తెలిపారు. మిగిలిన 10 నెలలు పంపింగ్ స్టేషన్లు దాదాపు ఐడిల్‌లోనే ఉంటాయని చెప్పుకొచ్చారు. మాన్సూన్ సమయంలో గ్రిడ్‌పై విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. హైడ్రో పవర్ అందుబాటులో ఉన్న సమయంలోనే లు నడపాలని సూచించారు.ల వల్ల రైతుల పంపుసెట్లు భారీగా ఆఫ్ అవుతాయనే అంచనా వేశామని అన్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగంలో 25 నుంచి 40 శాతం తగ్గుదల అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఇచ్చే టారిఫ్‌నే లకు వర్తింపజేయాలనే డిమాండ్ ఉందని అన్నారు. గ్రిడ్ స్థిరత్వానికి లు కీలకంగా మారతాయని నివేదికలో ఉందని తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు.

# దేశ అంతర్గత భద్రత సవాళ్లకు దీటైన జవాబులు

**ఢిల్లీ :** 2025 సంవత్సరంలో ఉగ్రవాద పిశాచాల నుంచి భారత్ పెనుసవాళ్లను ఎదుర్కొంది. దేశంలో అలజడిని, అస్థిరతను, అశాంతిని సృష్టించేందుకు, పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు యత్నించాయి. ఏప్రిల్ 22న కశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని, నవంబరు 10న దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన బ్లాస్ట్‌ను, నవంబరు 14న కశ్మీరులోని శ్రీనగర్‌లో జరిగిన ఎటాక్‌ను ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. దిల్లీలో బ్లాస్ట్‌కు పథక రచన చేసిన ఉగ్రవాదుల్లో ఉన్నత విద్యావంతులు, వైట్ కాలర్ పనులు చేసేవారు ఉండటం కలకలం రేపింది. ఈనేపథ్యంలో ఓ వైపు 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఉగ్రవాద శక్తులపై ఉక్కుపాదాన్ని మోపుతూనే, మరోవైపు మావోయిజాన్ని నిర్మూలించే దిశగా భారత్ వడివడిగా అడుగులు వేసింది. ఈక్రమంలో పలువురు మావోయిస్టు దిగ్గజ నేతలు, పెద్దసంఖ్యలో మావోయిస్టు పార్టీ సభ్యులు సరెండర్ అయ్యారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతి ప్రయాణాన్ని ప్రభావితం చేసిన ఈ ఘటనల కీలక వివరాలతో ఈటీవీ భారత్ '2025 – ఇయర్ ఎండర్' మీకోసం2025 ఏప్రిల్ 22 : పహల్గాం ఉగ్రదాడిజమ్ముకశ్మీరులోని బైసరన్ లోయను 'మినీ స్విట్జర్లాండ్' అని పిలుస్తారు. ఈ లోయలోని పహల్గాం ప్రాంతం ప్రముఖ టూరిస్ట్ స్పాట్. నిత్యం అక్కడికి ఎంతోమంది పర్యటకులు వెళుతుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న దట్టమైన అటవీ మార్గం మీదుగా పహల్గాంలోకి దాదాపు నలుగురు నుంచి ఏడుగురు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు చొరబడ్డారు. వారంతా భారత ఆర్మీ యూనిఫామ్ ధరించి వచ్చారు. జమ్ముకశ్మీరులోని దాదాపు 15 మంది స్థానికుల నుంచి వీరికి వివిధ రకాల సహాయ సహకారాలు అందాయి. ఉగ్రవాదులు అటవీ మార్గంలో పహల్గాంకు వచ్చే క్రమంలో కశ్మీరుకు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్, బషీర్ అహ్మద్ జోథర్ వసతి, ఆహార ఏర్పాట్లు చేశారు. కశ్మీర్ వాస్తవ్యుడైన మహ్మద్ యూసుఫ్ కటారియా ఉగ్రవాదులు భారత ఆర్మీకి దొరకకుండా బైసరన్ లోయలోని అడ్డదారుల





మీదుగా పహల్గాం దాకా తీసుకెళ్లాడు. ఈ ఉగ్రదాడి ప్లానింగ్ తయారీలో కశ్మీరుకు చెందిన ఆదిల్ హుస్సేన్ థోకర్, అహ్సాన్ కీలక పాత్ర పోషించారు.మతం, కలిమా, సున్నతి అడిగి మరీ చివరకు ఏప్రిల్ 22న మధ్యాహ్నం 2:45 గంటలకు పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు, పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. పర్యటకుల పేర్లు, మతం అడిగి మరీ ఫైరింగ్ చేశారు. ఇస్లామిక్ కలిమా చదవాలని టూరిస్టులను బలవంతపెట్టారు. సున్నతి చేయించుకున్నారో లేదో చూడటానికి పురుషులను ప్యాంట్లు విప్పమన్నారు. సున్నతి లేని పురుషులను పాయింట్ బ్లాంక్ రేంజులో కాల్చి చంపారు. ఈ రక్తపాతాన్ని ఉగ్రవాదులు తమ బాడీ కెమెరాలతో రికార్డ్ చేశారు. పర్యటకులు ఉన్న ప్రదేశానికి చుట్టూ ఏడు అడుగుల కంచె ఉంది. ఆ కంచెను మూసివేసి పర్యటకులు అక్కడి నుంచి పారిపోకుండా ఉగ్రవాదులు అడ్డుకున్నారు. అక్కడే ఉన్న స్థానికుడు(పహల్గాం వాసి) సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. వాళ్లను అడ్డుకొని, పర్యాటకుల ప్రాణాలను కాపాడేందుకు యత్నించాడు. అయితే అతడిని ఉగ్రవాదులు దారుణంగా హత్య చేశారు. ఈ ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు, ఒకరు నేపాల్ వాసి. మృతులలో ఇండియన్ నేవీ ఆఫీసర్, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ కూడా ఉన్నారు.శాటిలైట్ ఫోన్ ఆన్ చేసి దొరికిపోయారు పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన అనంతరం ఉగ్రవాదులు పీర్ పంజాల్ పర్వతశ్రేణుల మీదుగా జమ్ముకశ్మీరులోని శ్రీనగర్ పరిధిలో ఉన్న దచిగాం అడవుల్లోకి పారిపోయారు. ఉగ్రవాదులను పట్టుకునేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ మహాదేవ్'ను నిర్వహించింది. పహల్గాం చుట్టూ ఉన్న అడవుల్లో ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించింది. ఈక్రమంలో శ్రీనగర్ శివారులోని హర్వాన్ – దచిగాం అడవుల నుంచి అనుమానాస్పద కమ్యూనికేషన్ సిగ్నల్స్ విడుదల కావడాన్ని మే 22న భారత భద్రతా సంస్థలు గుర్తించాయి. కానీ కచ్చితమైన లొకేషన్ ట్రాక్ కాలేదు. అయితే జులై 26న ఆ అడవుల్లోని ఉగ్రవాదులు హువావీ శాటిలైట్ ఫోన్, టీ82 అల్ట్రాసెట్ కమ్యూనికేషన్ డివైజ్‌లను ఆన్ చేశారు. ఆ వెంటనే భారత భద్రతా బలగాలకు చెందిన సెన్సర్లకు కచ్చితమైన లొకేషన్ దొరికిపోయింది. 2025 జులై 28న తొలుత ఒక డ్రోన్‌ను ఆ లొకేషన్‌పైకి పంపారు. అది అక్కడి ఫొటోలు, వీడియోలను తీసి పంపింది. తద్వారా ఆ లొకేషన్‌లోనే ఉగ్రవాదులు దాక్కున్నట్లు నిర్ధారణ అయింది. ఆ వెంటనే భద్రతా బలగాలు హర్వాన్ – దచిగాం అడవుల్లోని నిర్దిష్ట లొకేషన్‌కు చేరుకొని సులేమాన్, హంజా అఫ్ఘని, జిబ్రాన్‌లను ఎన్‌కౌంటర్ చేశాయి. వీరు పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్నారని నిర్ధారించారు. ఆ అడవుల్లో నివసించే పలు గిరిజన తెగల ప్రజలు అందించిన సమాచారం కూడా ఈ ఆపరేషన్ సక్సెస్‌కు ప్రధాన కారణమైంది.

# అస్సాంలో నిరసన హింసాత్మకం వెస్ట్ కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో సెక్షన్ 163



**గౌహతి:** అస్సాం(రాష్ట్రంలోని పశ్చిమ కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 163 కింద ఆంక్షలు విధించారు. శాంతి, భద్రతల నేపథ్యంలో ఆ ఆంక్షలు అమలు చేస్తున్నారు. జిల్లా మెజిస్ట్రేట్ నిరోలా పాంగ్‌చోపీ ఆ నిషేధ ఆజ్ఞలు జారీ చేశారు. డిసెంబర్ 22వ తేదీ నుంచి జిల్లాలో సెక్షన్ 163 కింద ఆంక్షలు అమలు అవుతున్నట్లు చెప్పారు. మత, వర్గ విద్వేషాలకు తావుఇవ్వకుండా ఉండే రీతిలో, ప్రజా ప్రాపర్టీకి ధ్వంసం కలగకుండా చూసేందుకు ఆ బృందానికి నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనపై పోలీసులు ఫైరింగ్ చేపట్టారు. ఆ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. గ్రేజింగ్ రిజర్వ్ ల్యాండ్‌లో ఆక్రమణలను అడ్డుకుంటూ నిరసనకారులు ఆందోళన చేపట్టారు. వారిని చెదరగొట్టే సమయంలో పోలీసులు కూడా గాయపడ్డారు. కర్బి ఆంగ్లాంగ్ ఆటానమస్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తులీరామ్ రోహంగాంగ్ ఇంటికి నిరసనకారులు నిప్పుపెట్టడంతో డొంకమోకంలో పరిస్థితి అదుపు తప్పింది.అయితే ఇండ్లల్లో చెలరేగిన మంటల్ని అగ్నిమాపక సిబ్బంది ఆర్పేసింది. 12 రోజులు జరుగుతున్న ఆమరణ దీక్షను చెదరగొట్టే క్రమంలో తొలుత ఖేరోనిలో విధ్వంసం జరిగింది. ప్రొఫెషనల్ గ్రేజింగ్ రిజర్వ్(పీజీఆర్), విలేజ్ గ్రేజింగ్ రిజర్వ్(వీజీఆర్) భూముల ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతూ నిరసనకారులు డిమాండ్ చేశారు.

# బంగ్లాదేశ్ లో సకాలంలోనే ఎన్నికలు



**బంగ్లాదేశ్ :** ఇంఖిలాబ్ మంచ్ అధికార ప్రతినిధి ఉస్మాన్ హాదీ పై హత్య దరిమిలా బంగ్లాదేశ్ లో మరోసారి హింస చెలరేగిన విషయం తెలిసిందే. వేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీంతో బంగ్లాలో అశాంతి నెలకొంది. ఈ నిరసనల వేళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో ఎన్నికలు సకాలంలో జరుగుతాయని తెలిపారు. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా దౌత్యవేత్త సెర్గియో గోర్ కు తెలియజేశారు.సెర్గియో గోర్‌తో యూనస్ ఫోన్‌లో సంభాషించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలనే తన నిబద్ధతను యూనస్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. మాజీ ప్రధాని షేక్ హసీనా పాలన గురించి ప్రస్తావిస్తూ.. నిరంకుశ పాలన సమయంలో దొంగలించిన తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా రని యూనస్ వ్యాఖ్యానించారు.'హసీనా మద్దతుదారులు ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించేందుకు మిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. దేశం విడిచి పారిపోయిన వారు హింసను ప్రేరేపిస్తున్నారు. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది. ఎన్నికలకు 50 రోజుల సమయం ఉంది. స్వేచ్ఛగా, న్యాయంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నాము' అని సెర్గియోతో యూనస్ అన్నారు.

# ఢిల్లీలో బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద ఉద్రిక్తత

**ఢిల్లీ :** నాలుగు రోజుల కిందట హిందూ వ్యక్తి దీపు చంద్ర దాస్ హత్యను ఖండిస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట విశ్వ హిందూ పరిషత్ సహా హిందూ సంఘాలు మంగళవారం ఉదయం భారీ నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా బారికేడ్లను తోసుకుంటూ ఆందోళనకారులు లోపలి కి వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకు న్నారు. దీంతో నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణకు దారితీసింది. వీహెచ్‌పీ ఆందోళనకు పిలుపునివ్వడంతో బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద ముందుస్తుగానే భారీ భద్రతను కల్పించారు. పోలీసులు, పారామిలటరీ బలగాలను అక్కడ మోహరించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, హింసకు వ్యతిరేకంగా హిందూ జాగరణ్ మంచ్, విశ్వహిందూ పరిషత్‌లు ఆ దేశ వీసా అప్లికేషన్ సెంటర్ వద్ద సోమవారం నిరసనలు చేపట్టారు. రెండు అంచెల్లో బారికేడ్లను ధ్వంసం చేసి లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు. ముందుగానే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎటువంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటూ చర్యలు తీసుకున్నాయి.ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లోని ఇండియన్ హైకమిషనర్ ప్రణయ్ వర్మకు బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ సమన్లు జారీచేసినట్టు మీడియా నివేదించింది. గతేడాది రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి



నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హడీ గతవారం జరిగిన కాల్పుల్లో చనిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చిన ఇస్లామిక్ వేర్పాటువాదులు విధ్వంసానికి పాల్పడ్డారు. భారత హైకమిషన్, కాన్సులేట్స్ సహా హిందూ మైనార్టీలను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలూ తాత్కాలికంగా వీసా ప్రక్రియను నిలిపివేశాయి.బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, మత ప్రదేశాలు, ఆలయాల విధ్వంసం ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే దీపు చంద్ర దాస్ మహమ్మద్ ప్రవక్తను అవమానించాడనే ఆరోపణలతో దాడిచేసి కొట్టి చంపారు. అనంతరం జాతీయ రహదారిపైకి ఈడ్చుకొచ్చి మధ్యలో ఉన్న చెట్టుకు వేలాడదీసి నిప్పంటించారు. ఈ అమానవీయ ఘటనను అడ్డుకోడానికి పోలీసులు సహా ఏ ఒక్కరూ ప్రయత్నించలేదు. అతడు దైవదూషణ చేశాడన డానికి ఎటువంటి ఆధారాలు లేవని తర్వాత పోలీసులు ప్రకటించారు. అక్కడ జరుగుతోన్న పరిణామాలు, మైనార్టీల భద్రత, దౌత్య ఆందోళన వ్యక్తం చేసిన భారత్.. అదే సమయంలో ఢాకా నుంచి వస్తోన్న తప్పుదోవ పట్టించే కథనాలను తిరస్కరిం చింది.ఢిల్లీ ఆందోళనలో సర్వ భారతీయ హిందీ బెంగాలీ సంగతన్, వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సౌత్ క్యాంపస్ మెట్రో స్టేషన్ వద్ద.. బంగ్లాదేశ్‌లో హిందువులు, వారి భద్రతపై నినాదాలు చేశారు. 'భారత్ మాతా కీ జై', 'యూనస్ సర్కారు హోష్ మే ఆవో', 'హిందూ హత్యలు బంద్ కరో' అంటూ నినదించారు.

# మదర్సా టీచర్లకు పోలీసు చర్యల నుంచి రక్షణ ఇచ్చే బిల్లు రద్దు




**ఆంధ్రజ్యోతి, డిసెంబర్ 23:** ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హయాంలో (2016లో) తీసుకొచ్చిన మదర్సా టీచర్లకు పోలీసు చర్యల నుంచి రక్షణ ఇచ్చే బిల్లు రద్దు చేసింది.సదరు బిల్లు ప్రకారం, మదర్సా ఉపాధ్యాయులు లేదా సిబ్బందిపై ఎలాంటి అక్రమాలు (ఆర్థిక లోపాలు లేదా ఇతర నేరాలు) వెలుగు లోకి వచ్చినా, పోలీసులు నేరుగా చర్యలు తీసుకోలేకపోయేవారు. ప్రత్యేక అనుమతులు అవసరమయ్యేవి. అఖిలేష్ యాదవ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన సదరు చట్టం వారికి ఒక రకమైన రక్షణ కల్పించేది.ఇప్పుడు ఈ బిల్లు రద్దుతో, మదర్సా సిబ్బందిపై ఎలాంటి ఫిర్యాదు లేదా ఆధారాలు ఉంటే పోలీసు నేరుగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవచ్చు. యోగి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 'కాన్ సే ఉపర్ కోఈ వర్గ్ నహీ' (చట్టానికి ఎవరూ అతీతం కాదు) అనే సూత్రంతో సమర్థించింది.ఈ మార్పు మదర్సాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఇది మదర్సా విద్యావ్యవస్థలో జరిగే అక్రమాలను అరికట్టడానికి సహాయపడుతుందని యోగీ ప్రభుత్వం భావిస్తోంది.


# రాహుల్ ది భారత్ బద్‌నామ్ యాత్ర

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్‌లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వా మ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటోందని విమర్శిం చారు.'సంస్థల స్వాధీనం–రాజ్యాంగానికి ముప్పు'భారత్‌లో సంస్థలన్నీ బీజేపీ ఆధీనంలోకి వెళ్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఈడీ, సీబీఐలు ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెడుతు న్నాయని, అధికార పార్టీ నేతలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యాపారులు కాంగ్రెస్‌కు మద్దతిస్తే ెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు.'వోట్ థెఫ్ట్ జరిగింది' అంటూ సంచలన వ్యాఖ్యలు వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. హరియాణా ఎన్నికల్లో తాము గెలిచామని, మహారాష్ట్ర ఎన్నికలు న్యాయంగా జరగలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి పేరు పలుమార్లు




నమోదైనట్లు ఆధారాలు చూపించినా ఎన్నికల కమిషన్ స్పందించలేదన్నారు. హరియాణాలో ఒక బ్రెజిలియన్ మహిళ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో ఉందని ఉదాహరణగా పేర్కొన్నారు.విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని బీజేపీ విమర్శరాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, విదేశీ పర్యటనలు అంటే భారత్‌ను విమర్శించడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందన్నారు. భారత్‌ను అవమానించడం, చైనాకు పరోక్షంగా మద్దతివ్వడం కాంగ్రెస్ నేతల స్వభావమని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశానికి మండిపడ్డారు.మోడ్రన్ డే గెబ్బెల్స్ అంటూ సీఆర్ కేశవన్ ఘాటు వ్యాఖ్యలు బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ మరింత తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని 'మోడ్రన్ డే గెబ్బె ల్స్'గా అభివర్ణించిన ఆయన, భారత్‌ను అంతర్జాతీయంగా దూషించడం రాహుల్ లక్ష్యమన్నారు. జార్జ్ సోరోస్ మాటలను అనుకరిస్తూ దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌ను లీడర్ ఆఫ్ ప్రొపగాం డాగా పేర్కొన్న ఆయన, విదేశీ పర్యటనలను 'భారత్ బద్‌నామ్ యాత్ర'గా ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత కాదు– దేశ వ్యతిరేక నేత: శోభా కరంద్లాజేకేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రతిపక్ష నేత కాదని, దేశ వ్యతిరేక నేత అని విమర్శించారు. విదేశాలకు వెళ్లి భారత్‌పై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఓ పార్టీకి అగ్రనేతగా ఉన్నప్పటికీ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

# బంగ్లా దౌత్య కార్యాలయాలపై దాడులు భారత హైకమిషనర్‌కు సమన్లు జారీ




**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ దిల్లీలో భారీ నిరసన చేపట్టింది. బంగ్లాదేశ్ హైకమిషనర్ కార్యాలయం వద్దకు పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతపట్టి బారికేడ్లు తోసుకుంటూ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు శ్రేణులు యత్నించాయి. వారిని పోలీసులు నిలువరిస్తున్నారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది.మరోవైపు భారత్?లోని దిల్లీ, సిలిగుడిలో ఉన్న తమ దౌత్య కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ భారత హైకమిషనర్?కు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. దౌత్య కార్యాలయాలపై దాడులు, బెదిరింపులను బంగ్లాదేశ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొంది. దీన్ని దౌత్య సిబ్బంది భద్రతకు ముప్పుగానే కాకుండా, ఇరు దేశాల పరస్పర గౌరవం, శాంతి, సహనం, విలువలపై దాడిగా పరిగణిస్తామని పేర్కొంది.

# మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

**భువనేశ్వర్, డిసెంబర్ 23:** లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించడమే కాకుండా.. ప్రభుత్వం తరఫున అందిస్తున్న ఆర్థిక సాయాన్ని మరింత పెంచుతామంటూ ఒడిశా ప్రభుత్వం చేసిన ప్రకటన సత్ఫలితాలను ఇస్తుంది. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే ప్రభుత్వం ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మంగళవారం మల్కాన్‌గిరి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. వీరిందరిపై రూ1.89 కోట్ల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను డీజీపీ వై బి. ఖురానియా వెల్లడిస్తారని పేర్కొన్నారు. ఇంత మంది లొంగిపోవడం.. ఈ ఏడాదిలో ఇదే తొలిసారని వివరించారు. కలాహండి, కంధమాల్, బలంగీర్, మల్కాన్‌గిరి, కోరాపుట్, నబరంగ్‌పూర్, నౌపడా, రాయగడ, బౌధ్ జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం అత్యధికంగా ఉంది. అయితే ఒడిశాలోని కోరాపుట్, మల్కాన్‌గిరి, కలహండి, నబరంగ్‌పూర్, నౌపడా, బలంగీర్ జిల్లాలు.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్నాయి. ఈ ఆరు జిల్లాల్లో మావోయిస్టుల



ప్రాభవం అధికంగా ఉంది.ఇకలొంగిపోయిన మావోయిస్టులంతా ఏసీఎం, డీసీఎంలే ఉన్నారని వివరించారు. వీరిపై రూ. 5.5 లక్షల నుంచి రూ. 27.5 లక్షల వరకు రివార్డు ఉందన్నారు. రాష్ట్రంలో మావోయిస్టులు లొంగిపోతే.. పొరుగునున్న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అందిస్తున్న రివార్డు కంటే 10 శాతం అధికంగా నగదు అందిస్తామని ఒడిశాలోని మోహన్ దాస్ మాంజీ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఈ ప్రకటన చేసిన మరునాడే 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. రానున్న రోజుల్లో మరింత మంది మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. 2026, మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలతోపాటు పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు.. నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు.ఇక వేలాది మంది మావోయిస్టులు.. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార?ండ్ ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. తాజాగా ఒడిశా రాష్ట్రంలో సైతం భారీగా మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అదీకాక స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టులు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..